నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 15 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 15, 2023
VIKARABAD
పేజీలు PAGES : 12



యాచారంలో..

# తీరొక్క పూలతో..

లోపలి పేజీల్లో..

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

- బతుకమ్మలను పేర్చేందుకు పోటీపడిన యువతులు, మహిళలు..
- అన్నింటినీ ఒకేచోట ఉంచి పూజలు
- ఆటపాటలతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శని వారం ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. యువతులు, మహిళలు తంగేడుపూలు, గూనుగు పూలు, గడ్డి పూలు, బంతి, చామంతి.. వంటి తీరొక్క పూలతో బతుకమ్మలను పోటీపడి పేర్చి అందంగా ముస్తాబు చేశారు. అనంతరం అన్నింటినీ ఒక దగ్గరకు చేర్చి చుట్టూ బతుకమ్మ ఆడారు. ''చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడి ముద్దుల గుమ్మ.. ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో.. ఒక్కూరికిచ్చిరి ఉయ్యాలో..'' వంటి ప్రత్యేక పాటలతో ఊరూవాడలు మార్మోగాయి. అనంతరం యువతులు, మహిళలు బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేసి చెరువుల్లో నిమజ్జనం చేశారు.

–న్యూస్ నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ



కడ్తాల్‌లో బతుకమ్మతో యువతి

# అతివకు అందలం

- ఆడబిడ్డల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట
- పుట్టిన బిడ్డ నుంచి ముసలోళ్ల వరకు పథకాలు
- అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం
- ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు 'ఆసరా'
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పెండ్లిళ్లకు సాయం
- ఉమ్మడి జిల్లాలో అత్యధిక నిధులతో మహిళా సంక్షేమం



**మహిళల అభ్యున్నతి కోసం** సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలోళ్ల వరకు సంక్షేమ ఫలాలను అందిస్తూ కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, వీ-హబ్, కేసీఆర్ కిట్, షీటీమ్స్, షీ క్యాబ్స్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారు. ఊతం లేని బతుకులకు చేయూతనిచ్చి సగౌరవంగా బతికేలా భరోసాను కల్పిస్తున్నారు. మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ అంగన్‌వాడీలా ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారు. ఆడబిడ్డల రక్షణ కోసం షీటీం లను ఏర్పాటు చేశారు. మహిళలు ఆర్థికంగా రాణించాలనే ఉద్దేశంతో షీ క్యాబ్స్, ఎస్‌హెచ్‌జీలకు రుణాలు మంజూరు చేస్తూ స్వయం ఉపాధి కల్పిస్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు పింఛన్లతో ఆసరా, గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.వందల కోట్లను ఖర్చు చేసింది.

-వికారాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ)

సెంటర్‌స్ప్రెడ్..





బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

# 1672.49 కోట్ల ప్రగతి

- తొమ్మిదిన్నరేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో తాండూరు అభివృద్ధి
- బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల అభ్యున్నతి
- ప్రతిపక్షాల మాటలకు మోసపోకండి
- తాండూరులో రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమం
- మరోసారి గెలిపించండి.. అందరూ గర్వపడేలా పనిచేస్తా
- మీడియా సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి
- నియోజకవర్గ అభివృద్ధిపై బ్రోచర్ విడుదల

8లో